batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

11 అక్టోబర్ 2026
ఆదివారం

తాజా వార్తల సద్దిమూట

## ఎంగిలి పూల బతుకమ్మను పెర్చిన టీఆర్ఎస్ చీఫ్ కవిత

హైదరబాద్, బతుకమ్మ:ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ పేర్చిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత . శనివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలోగౌరమ్మకు పూజలు చేసి సన్నిహితులతో కలిసి బతుకమ్మ ఆడిన టీఆర్ఎస్ చీఫ్. ఈ సంధర్బంగా మహిళలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



# ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం

- బిఆర్ఎస్పోటిలో లేకున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎలక్షన్‌లో తప్పని ఓటమి
- నిజామాబాద్ రీజియన్ లో పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే ప్రచారం చేసిన ఒకటే డిపోలోమెజార్టీ
- ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బోల్తా పడిన అధికార పార్టీ



2 లో

తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లోఏఐటీయూసీ మద్దతు ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ కూటమి ఘన విజయం సాధించింది. దశాబ్ధ కాలంతర్వాత జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో 98 శాతం పోలింగ్ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 11 రీజియన్ లో జరిగిన పోలింగ్ లో మూడు కూటములు పోటీపడ్డాయి. ముక్కోణపు పోటీఉంటుందని అందరూ అంచనా వేసిన ఎంప్లాయిస్ యూనియన్ మెజార్టీ దిశగా ఉండగా, తెలంగాణమజ్దూర్ యూనియన్ ద్వితియ స్థానంతో సరిపెట్టుకుంది. ఆర్టీసీ గుర్తింపు సంఘంఎన్నికలు రద్దు చేసిన బిఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం పోటిలో లేకపోయిన అధికార పార్టీ గెలువలే కపోవడం విశేషం. కూటమి గెలుపు పట్ల నాయకులు సంబరాలు చేసుకు న్నారు. కాంగ్రెస్పార్టీ నాయకులు మాత్రం సంబరాలకు దూరంగా ఉన్నారు.పీసీసీ చీఫ్ఇలాకాలో అదే పరిస్థితి... ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులు ధరించలేదు. దాదాపుదశాబ్దకాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటి లేకున్నప రాజయం తప్పలేదు. ఆర్టీసీని బలోపేతం చేయడానికి మహిళలకు మహలక్ష్మి పథకం అమలు చేసి కోట్ల రూపాయాలను చెల్లించింది. కాలం చెల్లిన ఆర్టీసీ బస్ ల స్థానంలో కోత్త ఈవి బస్సులను నడుపుతున్న ఆర్టీసీ కార్మికులు అధికార పార్టిని నమ్మలేదని ఫలితాలలో రుజువైందిపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సొంత జిల్లాలో కాంగ్రెస్పార్టి మద్దతు తెలిపిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఆరు డిపోల్లోజరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఒకే ఒక్కడిపోలో మెజార్టీకి పరిమిత మైంది. స్థానిక ఎమ్మెల్యేతో పాటు లీడర్ల ప్రచారం చేసినతెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కూటమీ మిగతా ఐదు డిపోల లోఆధిక్యత సాధించింది.

– నిజామాబాద్, బతుకమ్మ



## ఇందిరాగాంధీ స్టేడియంలో దసరా ఉత్సవాలు

ఘనంగా లేజర్ షో

స్టేడియంలో 78 లక్షల రూపాయలతో ఫ్లడ్‌లైట్ల

ఏర్పాటు పనులకు శంకుస్థాపన

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

2 లో

కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలను షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.

– కామారెడ్డి, బతుకమ్మ



## ఎల్ నినోపై తక్షణ కార్యాచరణకు ప్రణాళికలు

ఉన్నతాధికారుల సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభ పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2 లో

– హైదరాబాద్, బతుకమ్మ

## పల్లె బొగుడ తండాలో ఉద్రిక్తత

రాత్రికి రాత్రే 14 ఎకరాల ఫారెస్ట్ భూమి చదును

ట్రాక్టర్ డోజర్ స్వాధీనానికి వెళ్లిన అటవీ అధికారులు

అడ్డుకున్న గిరిజనులు

పురుగుల మందు తాగిన మహిళ

2 లో





## ఎస్ఆర్ఎస్పీ నుంచి కాకతీయ ప్రధాన కాలువకు నీటి విడుదల

ఎలినినో ప్రభావంవల్ల వర్షాలు లేకపోవడంతో పంట సాగు కోసం శ్రీరాం సాగర్ నుంచి నీటి విడుదల చేశారు ప్రాజెక్టుఅధికారులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఉదయం కాకతీయ ప్రధాన కాలువ

– బాల్కొండ, బతుకమ్మ

మిగితా..2 లో

## నగరంలో ఖరీదైన విదేశీ మద్యం స్వాధీనం..

డిపేన్స్మద్యం సీసాలు సీజ్. . .

ఇద్దరిని అరెస్ట్ చేసిన ఆబ్కారీ శాఖ



2 లో

# ఎల్ నినోపై తక్షణ కార్యాచరణకు ప్రణాళికలు



ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉండటంతో చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాబోయే 8 నెలలు ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ 8 నెలల పాటు ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని, అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదని తెలిపారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత మేరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌నినో ప్రభావంపై గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సినిమా, మీడియా, కళాజాతాలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు వేసిన పంటల పరిస్థితులను అంచనా వేసి, పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని, రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరిందని గుర్తుచేశారు. VB-G RAM G పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సూచించారు. అదనపు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసే అంశాన్ని మంత్రుల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దసరా తర్వాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించేందుకు వార్‌రూమ్‌ను ఏర్పాటు చేయాలని, టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాను సీఎంఓ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , డీజీపీ సీవీ ఆనంద్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ స్టేడియంలో దసరా ఉత్సవాలు

శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో 78 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఫ్లడ్‌లైట్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దసరా ఉత్సవాల పునఃప్రారంభంపై వివరాలు వెల్లడించారు.

**కరోనా కారణంగా నిలిచిపోయిన ఉత్సవాలు పునఃప్రారంభం.**

షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ఏటా దసరా ఉత్సవాలు, రావణ దహనం, లేజర్ షో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారమని షబ్బీర్ అలీ గారు గుర్తుచేశారు. కరోనా మహమ్మారి కారణంగా ఈ కార్యక్రమాలకు విరామం ఏర్పడిందని తెలిపారు. ఈ ఏడాది నుంచి తిరిగి దసరా ఉత్సవాలను ప్రారంభించి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

**1990లో ప్రారంభమైన దసరా ఉత్సవాల ప్రస్థానం.**

1990లో తొలిసారిగా మల్లన్నగుట్ట వద్ద రావణ దహనం, లేజర్ షోతో దసరా ఉత్సవాలను ప్రారంభించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. అనంతరం నాలుగు సంవత్సరాల పాటు సీఎస్సీ గ్రౌండ్‌లో ఉత్సవాలు నిర్వహించామని, ఇందిరాగాంధీ స్టేడియం అందుబాటులోకి వచ్చిన తర్వాత సుమారు 20 సంవత్సరాల పాటు అక్కడే దసరా వేడుకలను ఘనంగా నిర్వహించామని వివరించారు.

**త్వరలో ఉత్సవ కమిటీ ఏర్పాటు.**

దసరా ఉత్సవాల నిర్వహణ కోసం త్వరలో ప్రత్యేక



ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించి, కామారెడ్డి పట్టణ ప్రజలకు పండుగ వాతావరణాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పూర్తయితే క్రీడాకారులకు, క్రీడా కార్యక్రమాలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధితో పాటు దసరా ఉత్సవాల పునఃప్రారంభం ద్వారా పట్టణ ప్రజలకు మరింత ఉత్సాహభరితమైన వేడుకలను అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్దిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, గూడెం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, రాజగౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, సుతారి రమేష్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, కన్నయ్య, నరేందర్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, ముబషీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకోండి

### విద్యుత్ బిల్లును జీరోకు తగ్గించుకోండి!

### టీజీ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రాజేశ్వర్ విజ్ఞప్తి

నిజామాబాద్, బతుకమ్మ:గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.రాజేశ్వర్ రావు కోరారు. విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు సౌర విద్యుత్ ద్వారా ఇంటి అవసరాలకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ఒక మంచి అవకాశం అందించిందని పేర్కొన్నారు.

సౌర విద్యుత్తుతో విద్యుత్ బిల్లులకు చెక్ ....

ఇళ్ల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సూర్యరశ్మి సహాయంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీనివల్ల గ్రిడ్ నుంచి తీసుకునే విద్యుత్ వినియోగం తగ్గి,నెలవారీ విద్యుత్ బిల్లుపై గణనీయమైన ఆదా పొందే అవకాశం ఉందన్నారు. సోలార్ ప్లాంట్ సామర్థ్యం,ఇంటి విద్యుత్ వినియోగం,సౌర విద్యుత్ ఉత్పత్తి బట్టి విద్యుత్ బిల్లు జీరోకు చేరే అవకాశం కూడా ఉంటుందని వివరించారు బ్యాంకులు అతి తక్కువ వడ్డీ రేట్లకే రుణ సదుపాయం కల్పిస్తుందని నెలవారి చెల్లించే సదుపాయం కూడా అందుబాటులో ఉందని చెప్పారు.

**కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు ....**

పీఎం సూర్య ఘర్ పథకం కింద అర్హులైన గృహ వినియోగదారులకు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది.

-1 కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు: రూ.30 వేల సబ్సిడీ

-2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌కు: రూ.60 వేల సబ్సిడీ

-3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి: గరిష్ఠంగా రూ.78 వేల సబ్సిడీ

ఈ రాయితీల వల్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే ప్రారంభ వ్యయం తగ్గుతుంది. అర్హత,సాంకేతిక ప్రమాణాలు,పథకం నిబంధనలకు అనుగుణంగా సబ్సిడీ లభిస్తుంది. 3 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ద్వారా అనుకూల పరిస్థితుల్లో నెలకు 360 యూనిట్ల పై మేరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. అయితే వాతావరణ పరిస్థితులు,పైకప్పుపై సూర్యరశ్మి లభ్యత ప్లాంట్ పనితీరు ఆధారంగా ఉత్పత్తి మారుతుందన్నారు. ఇంటి విద్యుత్ వినియోగం సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు అనుగుణంగా ఉంటే విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు.

**దరఖాస్తు ప్రక్రియ సులభం**

అర్హులైన గృహ వినియోగదారులు కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్,ఆమోదిత విక్రేత ఎంపిక, సోలార్ ప్లాంట్ ఏర్పాటు,తనిఖీ,నెట్ మీటరింగ్,సబ్సిడీ పొందే ప్రక్రియను పథకం మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే ముందు తమ ఇంటి విద్యుత్ వినియోగం,అవసరమైన ప్లాంట్ సామర్థ్యం,పైకప్పుపై అందుబాటులో ఉన్న స్థలం,మొత్తం వ్యయం,సబ్సిడీ అర్హత వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. రూఫ్‌టాప్ సోలార్ వినియోగం ద్వారా సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చు. ప్రతి అర్హమైన గృహ వినియోగదారుడు పీఎం సూర్య ఘర్ పథకాన్ని ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాజేశ్వర్ రావు కోరారు.

# పల్లె బొగుడ తండాలో ఉద్రిక్తత

నాగిరెడ్డిపేట, బతుకమ్మ:కామారెడ్డి జిల్లాలో శుక్రవారం రాత్రి అటవి ప్రాంతంలో ట్రాక్టర్ లు, డోజర్ లు పెట్టి చదును చేస్తున్నారని సమాచారం వెళ్లిన అటవి అధికారులను, తండా వాసులు అడ్డుకున్నారు. నాగిరెడ్డి పేట్ మండలం పల్లెబోగుడా తండాలో రాత్రి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అటవీ భూమిని చదును చేసేందుకు వినియోగించిన ట్రాక్టర్ డోజర్‌ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులను గిరిజనులు నాగిరెడ్డిపేట మండలం పల్లే బొగుడ తాండాలో అడ్డుకోనీ వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ట్రాక్టర్ యజమాని వినోద్ తల్లి సంత్యాలి పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అటవీశాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు తండా శివారులో అటవీ భూమిలో సుమారు 14 ఎకరాలను ట్రాక్టర్ డోజర్ సహాయంతో చదును చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఎల్లారెడ్డి అటవీ రేంజ్ అధికారి రమేష్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని,భూమి చదును చేసేందుకు వినియోగించిన ట్రాక్టర్ డోజర్‌ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే గతంలో ఇతరులు ట్రాక్టర్లతో ఫారెస్ట్ భూమిని చదును చేసినప్పటికీ తమ వాహనాలను ఎందుకు తీసుకెళ్తున్నారు అని గిరిజనులు అధికారులు ప్రశ్నిస్తూ అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం,తోపులాట చోటుచేసుకున్నాయి. ట్రాక్టర్‌ను తీసుకెళ్లేందుకు అధికారులు ప్రయత్నిస్తున్న సమయంలో యజమాని వినోద్ తల్లి సంత్యాలి పురుగుల మందు తాగినట్లు స్థానికులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తండావాసులు ద్విచక్రవాహనంపై ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ట్రాక్టర్‌కు నిప్పంటిం చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఘటన గురించి తెలుసుకున్న నాగిరెడ్డిపేట పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# ఆర్టీసీఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం..

నిజామాబాద్రీజియన్ 5 డిపోల్లో కూటమిదే అధిపత్యం... నిజామా బాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో శుక్రవారంఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. నిజామాబాద్ 1, నిజామాబాద్ 2, బాన్సువాడ, బోధన్, ఆర్మూర్, కామారెడ్డి డిపోలలో 1,927ఓట్లకు గాను ,1825 మంది ఓటు హక్కును వినియోగించు కోగా 98 శాతం ఓటింగ్ శాతం నమోదైంది. నిజామాబాద్‌ఆర్ ఎం కార్యాలయంలో 36 ఓట్లకు గాను 34 మందిఓటు హక్కును వినియోగించు గా కుటమీ 29ఓట్లు వచ్చాయి. నిజామాబాద్ 1 డిపోలో 365 ఓట్లకు గాను 354 ఓట్లు పోల్ కాగా టీఎంయూ కు 318 ఓట్లు వచ్చాయి. బోదన్ లో 332 మందిఓటు హక్కు వినియోగించుకోగా 276 టీఎంయూ దక్కించుకుంది. ఆర్మూర్ లో 254 ఓట్లు పోల్ కాగా టీఎంయూ 225 ఓట్లు వచ్చాయి. కామారెడ్డిలో 395 ఓట్లుపోల్ కాగా టీఎంయూ 271, బాన్సువాడలో 312 ఓట్లకు గాను టీఎంయూ 252 ఓట్లు వచ్చాయి. నిజామాబాద్ 2 వ డిపోలో మాత్రం కాంగ్రెస్పార్టీ మద్దతు ఉన్న తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఆధిక్యత సాధించింది. అక్టోబర్ 14,15 న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియముగియనుండగా 17న తుది ఫలితాలు వెల్లడిస్తారు

# నగరంలో ఖరీదైన విదేశీమద్యం స్వాధీనం..

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ: నిజామాబాద్ నగరంలో అను మతులు లేకుండా ఇండ్లలోవిదేశీ మద్యం, ఆర్మీ కి సంబంధించిన మద్యం ను నిల్వ ఉంచి విక్రయాలు చేస్తున్నఇద్దరిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్, నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. నిజా మాబాద్ ఎక్సైజ్అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నగరంలోని న్యాల్ కల్ రోడ్డులోనికంకనాల గంగారత్నం, ముబారక్ నగర్ లోని ముడ భాస్కర్ ఇండ్లలో ఎక్సైజ్ అధికారులుసోదాలు నిర్వ హించారు. ఈ సోదాల్లో ఇద్దరి వద్ద నుంచి ఖరీదైన విదేశీ మద్యం, డిపే న్సుద్యం 110 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత మద్యంను విదేశాల నుంచి వచ్చినవారి వద్ద, ఆర్మీ లో పనిచేసే వారి దగ్గర కొను గోలు చేసి అధిక ధరలకువిక్రయిస్తున్నారని తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐలు ఎండినజీర్ హుస్సేన్, బి గజేంధర్, ఎస్ఐ రవి తో పాటు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ఎంసరిత, సిబ్బంది పాల్గొన్నారు. ఇద్దరిని అరెస్టు చేసి ఖరీదైన విదేశీ , డిపేన్సుద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఎస్ఆర్ఎస్పీ నుంచి కాకతీయ ప్రధాన కాలువకు నీటి విడుదల

(ఎల్ఎండి ఎగువన)ఆయకట్టు కోసం 2000 క్యూసెక్కుల తో సాగు నీటిని విడుదల చేశారు. ఆతర్వాత నీటి విడుదల క్రమంగా పెంచబడుతుంది అని ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడు సూపరింటెండింగ్ఇంజనీర్ ఎ.జగదీష్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లో తగినంత నీటి నిలువ లేనందువల్ల విడుదల చేసిన నీటినిరైతు లు సక్రమంగా,పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ లో 80.05 టీఎంసీలకు గాను45.459 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ భాగం నుంచి ఎన్ ఫ్లో రావడం లేదని 2132క్యూసెక్కులు ఔట్ ఫ్లో కొనసాగుతుందన్నారు.

# జ్ఞానేశ్ కుమార్దిష్టిబొమ్మను దహనం వ్యవసాయ కార్మిక రైతు సంఘం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తనపదవికి రాజీనామా చేయాలని సిఐటియు అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘంఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించి జ్ఞానేశ్కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు పెద్ది వెంకట్ రాములు,వెంకటేష్, శంకర్ గౌడ్, రమేష్ బాబు లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విరుద్ధంగా పనిచేస్తూ ప్రజల హక్కుగాఉన్న ఓటు హక్కులు 13 కోట్ల ఓట్ల రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. జ్ఞానేశ కుమార్ బిజెపి పార్టీ వంత పాడుతున్నారు అని విమర్శించారు. కాబట్టి ఈరోజు దేశంలో ప్రజలందరూ ఆయన రాజీనామా చేయాలని నిరసనపెద్ద ఎత్తున చేస్తున్నారని విమర్శించారు. దేశ



ప్రజలకు వెన్నుముకగా నిలవాల్సినఎలక్షన్ కమిషన్ ఈరోజు అవకాశవాదం గా వ్యవహరిస్తుందని రాజ్యాంగ వ్యవస్థనుకూలదోస్తుంది ప్రజల హక్కులను కాలరాత్రి విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఈరోజుజంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన యువకులను రాజకీయ పార్టీలనాయకులు నిరోధించటానికి ప్రజాస్వామ్య వ్యతిరేకంగా పోలీసులు మిలిటరీని ప్రయోగించినిర్బంధాలను చేస్తూ ప్రజల గొంతు నొక్కాలని చేస్తున్నారని అన్నారు. ఇది పూర్తిగాప్రజాస్వామ్య విరుద్ధమని రాజ్యాంగంలో ప్రజలకు ఉన్న హక్కులను కాల రాయాలని చూడటం,నియంతృత్వ విధానానికి దారితీస్తుందని అనేకమంది నియంతలు ప్రజల ఆగ్రహానికి గుర్తైకాలగర్భంలో కలిశారని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ప్రజాగ్రహానికి గురికావాల్సివస్తుంది అని తెలిపారు .ఇప్పటికైనా దేశభక్తుల మని చెప్పుకునే బిజెపి ప్రభుత్వం వెంటనేకళ్ళు తెరవాలని ఈ దేశ ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత తీసుకోవాలనిఅన్నారు. లేకపోతే రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలు తీవ్రంగా ఎదుర్కోవాల్సి ఉంటుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి పి నాయకులు జంగం గంగాధర్ సిఐటియు నాయకులుశ్రీనివాసరాజు, నన్నే సబ్, సుకన్య, స్వప్న , ఎస్ఎఫ్ఐ నాయకులు విగ్నేష్ రాజు రైతు సంఘం నాయకులు రాజన్న,దేవేందర్ సింగ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగోవర్ధన్ నాయకురాలు భాగ్యలక్ష్మి , శంషుద్దీన్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎయిర్పోర్ట్లో సిజెపి నాయకుల అరెస్ట్





వెబ్ డెస్క్, బతుకమ్మ:కాక్రోచ్ జనతాపార్టీ నాయకులు అభిజిత్ దిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ ర్యాంకాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఈసీజ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్లో సిజేపీ నిరసన కార్యక్రమంతలపెట్టిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం నుంచి యువత పెద్ద ఎత్తున ఢిల్లీకితరలివస్తున్నారు. శనివారం ఉదయం ఢిల్లీలో ల్యాండ్ అయిన ఫ్లైట్లోకి వెళ్లి అభిజిత్దిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ ర్యాంకాలను పోలీసులు అరెస్ట్ చేశారు. సీజేపీ నిరసనకు పోలీస్ శాఖఅనుమతి తీసుకోలేదు అనే కారణంతో అరెస్ట్ చేసినట్లు తెలిసింది.యుట్యూబర్ధ్రువ్ రాఠీ అరెస్ట్...గురుగ్రామ్లోనిసెక్టార్ 56లో ఉన్న యుట్యూబర్ ధ్రువ్ రాఠీ ని ఇంటి వద్దకు వెళ్లి అరెస్ట్ చేసిన 50మంది పోలీసుల బృందం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్లోసిజేపి తలపెట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపినధ్రువ్ రాఠీ. ఈ నేపథ్యంలోనే అరెస్ట్ చేసినట్లు తెలిసింది.

# రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి



బోధన్, బతుకమ్మ:బోధన్ మండలంలోని అమ్దా పూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ నవాతే రక్షిత్ (28)రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనశనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. నవాతే రక్షిత్ ఇండియన్ ఆర్మీ జనరల్ గార్డ్ గావిధులు నిర్వహిస్తున్నారు. రక్షిత్ సెప్టెంబర్ లో నెల రోజుల సెలవు పై స్వగ్రామానికి వచ్చాడు. సెలవులు ముగియడంతో స్నేహితులతో కలిసి బోధన్ పట్టణానికి వెళ్లిన రక్షిత్ రిలయన్స్పెట్రోల్ బంక్ సమీపంలో ఆటోనగర్ వద్ద మృతిచెందాడు. బైక్ పై నుంచి పడి ప్రమాదవ శాత్తు చనిపోయాడా, లేక మరేదైనా ప్రమాదం జరిగింది అని మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్మీ జవాన్ మృతి తో అమ్దాపూర్ గ్రామంలో విషాదఛాయలుఅలుముకున్నాయి.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ని తక్షణమే భర్తరఫ్ చేయాలి







ఇందూర్, బతుకమ్మ:ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా అర్హులైన కోట్లాదిమంది ఓటర్లను అక్రమంగా తొలగింపుకు కారకుడైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని తక్షణమే పదవి నుండి భర్త రఫ్ చేయాలని నిజామాబాద్ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది . యు ఎస్ పి సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఢిల్లీలో సిజెపి చేపడుతున్న చలో జంతర్ మంతర్ ఉద్యమానికి సంఘీభావంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రదర్శనలో రాష్ట్ర నాయకులు వై. విజయకుమార్, డి. సత్యానంద్, పి. దాసు, పి.శంతన్ మాట్లాడుతూ... సీఈసీ జ్ఞానేష్ కుమార్ సిఈసి సభ్యుల ఆమోదం లేకుండా ఎస్ఐఆర్ ఫామ్ 6, 7 లలో అక్రమంగా మార్పులు చేయడంతో దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా అర్హులైన వారి ఓట్ల తొలగింపుకు కారణమైందన్నారు. ఇట్టి చర్య రాజ్యాంగ విరుద్ధం, ఇద్దరూ సీఈసీ సభ్యుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా సీఈసీ నియమావళికి విరుద్ధంగా ఒక రాజకీయ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం వల్ల దేశ పౌరుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందన్నారు. అక్రమాలకు కారకుడైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ని తక్షణమే భర్తరఫ్ చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి)/రాజకీయ ప్రతిపక్షాలు చేపట్టిన ఉద్యమం గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా తీవ్ర రూపం దాల్చింది అన్నారు. సిఈసి జ్ఞానేష్ కుమార్ పదవి నుండి వైదొలగాలని లేదా భర్తరఫ్ చేయాలని డిమాండ్ దేశవ్యాప్తంగా ఊపందుకుంది. నేడు చలో జంతర్ మంతర్(ఢిల్లీ) కార్యక్రమం విఫలం చేయడానికి దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లే రైలు అన్నింటిని రద్దు చేయడం దారుణం అన్నారు.

ఢిల్లీ మెట్రో రైళ్లు నిలిపివేయడం, తాగడానికి కనీసం నీరు దొరకకుండా చేయడం, వ్యాపార సంస్థలు మూసివేయడం, రాజధాని నలుదిక్కుల 30 వేల మంది పోలీసులు,పారా మిలిటరీ దళాలు పహారా కాసి సీజేపీ ఉద్యమకారులను ఢిల్లీలో అడుగుపెట్టకుండా ఢిల్లీని అష్టదిగ్బంధనం చేయడం, అభిజిత్ దీప్ కే తో పాటు సీజేపీ ముఖ్య నాయకులు ప్రయాణిస్తున్న విమానంలో పోలీసులు చొరబడి అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఢిల్లీలో వేలాది మంది ఉద్యమ కారులను అక్రమంగా అరెస్టు చేయడం ,రాజ్యాంగం కల్పించిన హక్కులైన ధర్నాలు, నిరసనలు, ర్యాలీలను. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ అణిచివేయడం రాజ్యాంగం కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛ హక్కులను కాలరాయడమే అవుతుందని రాష్ట్ర నాయకులు తెలిపారు. అరెస్టు చేసిన వేలాది మందిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .ఈ నిరసన ప్రదర్శనలో జిల్లా నాయకులు ఒ. రమేష్, ఎం. బాలయ్య, సిహెచ్. సుధా, గంగాధర్, ఒమాజీ, పోషన్న, , రాసరి పెంటన్న, భోజన్న, షేక్ మదర్,ఎల్. శ్రీధర్, సీతయ్య, బాలచంద్రం, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ ఎయిర్ పోర్ట్‌లో బిఆర్ఎస్ నేతలకు ఘన స్వాగతం




వెబ్ డెస్క్, బతుకమ్మ: దుబాయ్లోజ రుగనున్న బతుకమ్మ పండుగ వేడుక లకు హాజరుకావడానికి వెళ్లిన బిఆర్ఎస్ నేతలకు ఘన స్వాగతం లభించింది. శనివారం దుబాయ్ ఎయిర్ పోర్టులో తెలంగాణకు చెందిన ప్రవాసులు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నిజామాబాద్ రూరల్ మాజీ బాజిరెడ్డి గోవర్ధన్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ , బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ గ్లోబల్కో-ఆర్డినేటర్ బిగాల మహేష్ లకుఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం పలికారు.

# అంగన్ వాడీకేంద్రాలకు బతుకమ్మ, దసరా సెలవులు

## 12 రోజులసెలవులు ప్రకటించిన ప్రభుత్వం. . .

## లబ్ధిదారులకుముందస్తుగానే టేక్ హోమ్ రేషన్ పంపిణీకి అనుమతి

హైదరాబాద్, బతుకమ్మ:బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీకేంద్రాలకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు 12 రోజుల పాటు సెలవులు ప్రకటించిందిప్రభుత్వం. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అంగన్వాడీటీచర్లు, హెల్పర్లు చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరంఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవుల కాలంలో లబ్ధిదారులకు సాధారణంగా అందించే వేడి భోజనం(హాట్ కుక్డ్ మీల్)కు బదులుగా టేక్ హోమ్ రేషన్ ( టిహెచ్ఆర్) పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చారు. అక్టోబర్ 22 నుంచిరాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయి. ఈ మేరకు తమ పరిధిలోనిఅంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, హెల్పర్లకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లాసంక్షేమ అధికారులు (డి డబ్ల్యూ ఓ), శిశు అభివృద్ధిప్రాజెక్టు అధికారులు (సిడిపిఓ)లను శాఖ ఆదేశించింది.ప్రభుత్వ స్కూల్టీచర్ ల మాదిరిగానే తమకు బతుకమ్మ, దసరా సెలవులుమంజూరు చేసినందుకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లుమంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. అంగన్వాడీ చరిత్రలో మొదటిసారిగా దసరాసెలవులు ఇచ్చి అంగన్వాడీ టీచర్ ని హెల్పర్స్ ని బతుకమ్మ సంబరాలు సంబరంగాచేసుకోమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కి ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షురాలు డి అన్నపూర్ణప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



OFFICE OF THE DIRECTOR, WOMEN DEVELOPMENT AND CHILD WELFARE DEPARTMENT, TELANGANA STATE HYDERABAD.

**Memo.No.5076/ICDS-1/2018, Dt: 09 .10.2026.**

Sub: WD&CW Dept. - ICDS - Dussehra holidays to all AWCs from 10.10.2026 to 21.10.2026 - Issue THR instead of hot cooked meal - Certain instructions issued - Reg.

Ref: 1. Representation received from Anganwadi Teachers & Helpers.
2. Note approval of the Director, WC&CW Dept, Hyderabad, dt:09.10.2026.

@@@@@

Attention is invited to the subject and reference cited.

Vide reference cited, representation received from the Anganwadi Teachers & Helpers requesting to declare the holidays to all AWCs in the State on the occasion of Dussehra from 10.10.2026 to 21.10.2026 (12 days).

In view of the above, permission is hereby accorded for sanction of Dussehra Holidays to all the Anganwadi Teachers & Helpers from 10.10.2026 to 21.10.2026 (12 days) permitted for issue THR instead of Hot cooked meal to the beneficiaries for above said days, AWCs will be reopen functioning normally from 22.10.2026.

Hence, the DWOs and CDPOs are directed to issue instructions to the Supervisors, AWTs and AWHs working under your jurisdiction.

9/10/26
Joint Director (ICDS)

To
All the CDPOs in the State.
All the DWOs, WCD&SC Dept. with similar instructions.
Copy to RJDs, Hyderabad & Warangal to pursue the matter.
Copy to SNP, Poshan Abhiyaan & IT Sections of this office.
Copy submitted to the Secretary to Govt., Dept. for WCD&SC for information
Soft copy kept in mail.

## ఓడిసా నుంచి సోలాపూర్‌కు గంజాయి రవాణా. . .

### కామారెడ్డిలో 9 లక్షల గంజాయి పట్టివేత




కామారెడ్డి , బతుకమ్మ:కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో 18 కిలోల ఎండుగంజాయి పట్టుకున్నారు అబ్కారి అధికారులు. దాని విలువ బహిరంగ మార్కెట్లో రూ.9 లక్షలుఉంటుందన్నారు. శనివారం మధ్యహ్నం మధ్య ప్రదేశ్‌కు చెందిన ఆశోక్ (26) అనువ్యక్తి నాగావళి ఎక్స్ ప్రెస్ రైల్లోఓడిశాలోని కాంకేర్ నుంచి సోలాపూర్ వెలుతుండగా కామారెడ్డి రైల్వే స్టేషన్ లోపట్టుకున్నట్లు కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి తెలిపారు. డిటిఎఫ్ సీఐ శ్రీనివాస్ కానిస్టేబుల్అమృత్ రెడ్డి, రాజు, శిరీష ఆధ్వర్యంలో టాస్క్ పోర్స్ ప్రత్యేకతనిఖీలు చేయగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తినిఅరెస్టు చేసినట్లు తెలిపారు.

## ఎల్‌ఓసీలు అందజేత..



కమ్మర్ పల్లి,బతుకమ్మ :నియోజకవర్గానికి చెందిన ఇద్దరు అనారోగ్య బాధితులకు మెరుగైన వైద్యం అం దించేందుకు మాజీ మంత్రి, ఎమ్మె ల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రూ. 2.20 లక్షల విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి (ఎల్ఓసీ) లెటర్లను బాధితుల కుటుంబ సభ్యులకు శనివారం రోజున అందజేశారు.బోడేపల్లి గ్రామానికి చెందిన అనికేష్ బాలయ్యకు వైద్య ఖర్చుల కోసం రూ. 1.10 లక్షల ఎల్ఓసీని హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బాలేరావు అనసూర్య మోకాలి శస్త్రచికిత్స కోసం మరో రూ. 1.10 లక్షల ఎల్ఓసీని వేల్పూర్‌లోని తన నివాసంలో అందించారు.బాధితులిద్దరూ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నరాల సుధాకర్‌ను అభినందించిన దిల్ రాజు

నిజామాబాద్, బతుకమ్మ:రెడ్ క్రాస్సొసైటీ ఎన్నికల్లో మెనేజ్ మెంట్ కమిటీసభ్యులు గా విజయం సాధించిన నరాల సుధాకర్ ను ప్రముఖ సినీ నిర్మాత లు దిల్ రాజు, శిరీష్ రెడ్డిఅభినంధించారు. ఇటీవల నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ కి జరిగినఎన్నికల్లో ఈసీ మెంబర్ గా విజయంసాధించిన తాను మర్యాదపూర్వకంగా ప్రముఖ సినీ నిర్మాతలైన దిల్ రాజు శిరీష్ రెడ్డిలను హైదరాబాద్ లో కలిసి వారి ఆశీర్వాదంతీసుకోవడం జరిగిందని నరాల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఎన్నికల్లోవిజయం సాధించిన నరాల సుధాకర్ ను దిల్ రాజు ,శిరీష్ రెడ్డి లు ముందు ముందు ఇంకాఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.... తనని ఒక కుటుంబ సభ్యులు గా భావిస్తున్నదిల్ రాజు శిరీష్ రెడ్డి ల కుటుంబ సభ్యులకు సదా రుణపడి ఉంటానని ఈ సందర్భంగా నరాలసుధాకర్ అన్నారు. మరింత ఉత్సాహంతో రక్తదాన కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు



# జిజి కళాశాలలో బతుకమ్మసంబరాలు





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నిజామాబాద్ జి.జి. కళాశాలలో శనివారం మహిళా సాధికారత , సాంస్కృతికవిభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా అంగరంగ వైభవంగానిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ పాటలుపాడుతూ ఆడుతూ అలరించారు. కళాశాల ప్రాంగణమంతా సాంప్రదాయ పాటలతో, ఉత్సాహంతోసందడిగా మారింది. ఈ సందర్భంగా మహిళా సాధికారిక విభాగం సమన్వయకర్త నహీదా బేగంమాట్లాడుతూ... కళాశాల మహిళా అధ్యాపకులు, మహిళా నాన్టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులు, విద్యార్థినులు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల తీరొక్క పూలతో ఆకర్షణీయమైన అందమైన బతుకమ్మలను తీర్చిదిద్దారని, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్ర విభాగాలు ప్రత్యేకంగా బతుకమ్మలను చేశారన్నారు. ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతీక అయిన బతుకమ్మపండుగ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకునిదర్శనమని పేర్కొన్నారు. మహిళల ఐక్యత, బంధాలగట్టితనాన్ని చాటే ఈ పండుగను యువత ఎంతో గర్వంగా భావించి భావితరాలకు అందించాలనిపిలుపునిచ్చారు. కల్చరల్ కో-ఆర్డినేటర్ రామస్వామి మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యేకంగా స్త్రీలు జరుపునే బతుకమ్మ పండుగ రాష్ట్రకూటుల కాలంలో మొదలైందని, బతుకమ్మ పాటల్లో భక్తి, స్త్రీల మనోభావాలు,అనుబంధాలతో ఉంటాయనిఅన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థినిలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను కళాశాలకొలనులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం సమన్వయకర్తలునహీదా బేగం, బాలామణి, ప్రతిభ, సుభాషిణి దేవి, శ్రీలేఖ, సాంస్కృతిక విభాగం సమన్వయకర్త డా. రామస్వామి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాజేష్, దండు స్వామి, వినయ్ కుమార్, రాహుల్, అధిక సంఖ్యలో మహిళా అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంలాంటిది...

### – హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : మన ఊరు.. మన బాధ్యత.. మన భద్రత కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలో పోలీసులు వాహనదారులకు, ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని సూచించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తీవ్రగాయాలు కాకుండా హెల్మెట్ కాపాడుతుందని, తలకు తగిలే చిన్న గాయాలు కూడా ప్రాణాంతకం కావచ్చుని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ...

ఇందల్వాయి , బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో పెద్దల అమావాస్య సందర్భంగా తొలి రోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎంతో భక్తిశ్రద్ధలతో తీసే ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా మండల కేంద్రంలో ఆడపడుచులు “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఎంగిలిపూల బతుకమ్మ ఉయ్యాలో”అంటూ ఆడపడుచులు ఎంగిలిపుల బతుకమ్మను పండుగ సందర్భంగా అత్యంత భక్షతతో కొలిచి ఆరాధించారు, అనంతరం ప్రధాన వీధులలో బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఎంగిరిపూల బతుకమ్మను గ్రామ సమీపంలో గల జనిగల కుంటలో నిమజ్జనం చేశారు, ఈ సందర్భంగా మహిళా మణులు మాట్లాడుతూ పెద్దల అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మ వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు,



## రెడ్ క్రాస్ సభ్యుడు జగన్మోహన్ గౌడ్ సన్మానించిన రోటరీ క్లబ్



నిజామాబాద్ సిటి,బతుకమ్మ:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన న్యాయవాది మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ ను నిజామా బాద్ నగరంలోని కంటేశ్వర్ ప్రవైట్ హాల్లో నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ సంస్థ సభ్యులు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ ససంస్థ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు రక్తదాన సేవలు సామాజిక సేవా కార్యక్రమాలు మరింత చేరువా అయ్యేవిధంగా కృషి చేయాలని, రోటరీ క్లబ్ జేమ్స్ కూడా రెడ్ క్రాస్ సొసైటీ బలిపీఠం తమ కూడా సహాయ సహకారాలను అందిస్తున్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ రోటరీ క్లబ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య, కార్యదర్శి తాటిపాముల రాంప్రసాద్, కోశాధికారి అల్లాడి నాగరాజు, రోటరీ సభ్యులు రంజిత్ సింగ్, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలను ఖండించాలి

### శాంతియుత నిరసనలను అడ్డుకోవడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధం

### పిడి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు కర్క గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్

ఇందూర్, బతుకమ్మ:ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల కమిషన్ కాలరాయకూడదని పిడి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు కర్క గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన లో ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో చేపడుతున్న శాంతియుత నిరసనలను అడ్డుకోవడం,నిరసనకారులను ఇబ్బందులకు గురిచేయడం,అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం,తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడం రాజ్యాంగం కల్పించిన హక్కులని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ)వాక్ స్వాతంత్రానికి, ఆర్టికల్ 19(1)(బి)శాంతియుతంగా సమావేశమయ్యే హక్కుకు రక్షణ కల్పిస్తాయని గుర్తుచేశారు. ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలపై పారదర్శకంగా విచారణ జరిపి,ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని,శాంతియుత నిరసనలకు ఆటంకాలు కలిగించకుండా ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని,ఎన్నికల కమిషన్‌ను పిడి ఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రజా సేవే నా లక్ష్యం....







**– ప్రజలకు అండగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్...**

**– కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలు...**

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ తెలంగాణకు చెందిన ఒక యువ రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త, ఆయన భారతీయ జనతా పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో సేవలందిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా సేవే నా లక్ష్యమని కోనేరు శశాంక్ ముందుకు సాగుతున్నారు.

**– రాజకీయ ప్రస్థానం.. సామాజిక సేవలు...**

ప్రధాని నరేంద్ర మోదీ పాలన, సిద్ధాంతాలకు ఆకర్షితుడైన కోనేరు శశాంక్ డిసెంబర్ 2024 లో అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షురాలు అరుణతార సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సరిహద్దుల్లోని బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్, వర్ని, నస్రుల్లాబాద్, కోటగిరి తదితర మండలాలు కేంద్రంగా తన రాజకీయ, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ యువతను పార్టీ వైపు ఆకర్షిస్తున్నారు.

**– కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలు..**

బీజేపీ నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ తన సొంత ఖర్చులతో 'కోనేరు చారిటబుల్ ట్రస్ట్' ను స్థాపించారు. ఈ ట్రస్ట్ ద్వారా బాన్సువాడ ప్రాంతంలోని పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా యువతకు క్రికెట్ కిట్లు, నిరుపేదలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, విద్యార్థులకు సైకిల్స్, తదితర సామాజిక సహాయ కార్యక్రమాలను అందిస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

## 44 వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం...

**..మూడు లారీలు.. రెండు కార్లు ఒకదాని వెనుక ఒకటి డీ**

**.. ప్రాణాపాయం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**





ఇందల్వాయి , బతుకమ్మ ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రయాన్ పల్లీ శివారులో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో కామారెడ్డి వైపు నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న మూడు లారీలతో పాటు రెండు కార్లు ఒకదానిని మరొకటి వెనుక నుండి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించకపోవడంతో ప్రయాణికులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి రోడ్డు మరమ్మత్తులో భాగంగా చంద్రయాన్ పల్లి దగ్గర ప్రాంతంలో ఒకే మార్గంలో రెండు వైపులా రాకపోకలను టోల్ ప్లాజా సిబ్బంది యజమాన్యం ఆదేశాల మేరకు కొనసాగిస్తుంది. ఇది తెలియని దూరప్రాంత డ్రైవర్లు అతివేగంగా రావడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పోలీసులు తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం టోల్ ప్లాజా యజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ,పట్టించుకున్న నాథులు కరువయ్యాడని ప్రజలు,ప్రయాణికులు వాపోతున్నారు. టోల్ ప్లాజా యజమాన్యం నిర్లక్ష్యం వల్లే అనేక ప్రమాదాలు జరిగి అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఇందల్వాయి మండలానికి చెందిన పలువురు ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వినియోగదారుల ఫోరం కేసు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 44 వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి,కానీ ఎవరికి తన నష్టం కాలేదు,రోడ్డు ప్రమాదంలో డ్రైవర్లు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడ్డారని ఇందల్వాయి ఎస్సై భూక్య సుమలత తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం

**దుర్గమాత నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు**



మద్నూర్, బతకమ్మ:మద్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ రెడ్డి. మాట్లాడుతూ, దుర్గమాత ఆగమనం (ప్రతిష్టాపన) నుండి నిమజ్జనం పూర్తయ్యే రోజు వరకు ఎలాంటి డీజే (ఙజీ) సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఉత్సవాల విజయవంతానికి ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## పేకాట స్థావరములపై పోలీసుల దాడి

నిజామాబాద్ క్రైమ్, బతుకమ్మ ;నగరంలో ని నాల్గవ టౌన్ పరిధిలో ని పద్మ నగర్ లో పేకాట ఆడుతున్నారు అనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. శనివారం రాత్రి పోలీసులు దాడి చేసి 8 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు .వారివద్ద నుంచి నగదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**నామదేవ్ వాడలో...**

నగరంలో లోని మూడవ టౌన్ పరిధిలో నాందేవ్ వాడ లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 5 గురు పట్టుబడ్డారు. వారి వద్ద 24 వేల నగదు, సెల్ ఫోన్లు సీజ్ చేశారు. ఆర్గనైజర్ తో పాటు ఇంటి యజమాని పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ హరిబాబు తెలిపారు.

## ఈనెల 18 న ఫుట్ బాల్ టాలెంట్ హంట్

నిజామాబాద్ సిటి, బతుకమ్మ:ప్రతిభవంతులైన యువ ఫుట్బాల్ క్రీడాకారులను గుర్తించి మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 18 న టాలెంట్ హంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాల అధికారి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఇండియా కేలో ఫుట్బాల్ సమస్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు జిల్లాలోని అర్హులైన బాలురలు బాలికలు తమ ఫుట్బాల్ ప్రతిభ ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు నాగారంలోని రాజారామ్ స్టేడియంలో ఉదయం 8గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు బాలురలు 2009నుంచి 2016 మధ్య జన్మించిన వారు బాలికలు 2001నుంచి 2015మధ్య జన్మించిన వారు అర్హులన్నారు, జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు ఫుట్ బాల్ అకాడమీలు, క్రీడా క్లబ్ల నిర్వాకులు అర్హులైన క్రీడాకారులను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు

## అనుమతి లేకుండా చెట్లు నరికిన వ్యక్తికి జరిమానా



ఇందల్వాయి , బతుకమ్మ:ఇంద ల్వాయి మండలం లో దేవి తండా సమీ పంలో మోతిలాల్ దాబా వెనకాల ఆటవి శాఖ అనుమతులు లేకుం డాచెట్లను నరికిన వ్యక్తికి రూ.7 వేల రూపాయల జరి మానా విధించడం జరిగిందని ఇందల్వా యి రేంజ్అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వఅను మతి లేకుండా వాల్టా చట్టాన్ని ఉల్లంఘిం చినందుకు 2002 చట్టం ప్రకారం ఏడు వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. దేవి తండా కు చెందిన కుంట షేక్ మజీద్ అనే వ్యక్తివంట చెరుకు కోసం ప్రభుత్వ అనుమతి లేకుండా నాలుగు చెట్లను నరికి వేయడంజరిగిందన్నారు, విషయం తెలుసుకున్న ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్, సెక్షన్ అధికారిప్రభాకర్, బీట్ ఆఫీసర్ వందన ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వన్యప్రాణులను వేటాడడం, చెట్టు నరకడం 2002వాల్టా చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు.

## దసరా ఉత్సవాలను శాంతియుత వాతవరణంలో నిర్వహించుకోవాలి

**సర్కిల్ ఇన్స్ పెక్టర్ వీరయ్య**



సదాశివ నగర్, బతుకమ్మ:దసరా పండగను పురస్కరించుకోని అదివారం నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాల శాంతియుత వాతవరణంలో నిర్వహించుకోవాలని సదాశివ నగర్ సిఐ వీరయ్యఅ న్నారు. శనివారం సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాత విగ్రహాల ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా సిఐ వీరయ్య దుర్గా మాత మండప నిర్వహకులకు సూచనలు చేశారు. ఖచ్చితంగా 24 గంటలు మండపాల వద్ద భక్తులు, లేదా నిర్వహక కమిటి సభ్యులు ఉండాలన్నారు. దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని సూచించాడు. పండుగల సమయంలో ప్రజల మధ్య ఐక్యత,సోద రభావం మత సామరస్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు,గ్రామ పెద్దలు ,సంబంధిత సంఘాల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సదాశివ నగర్ ఎస్సై పుష్ప రాజ్ దుర్గామాత విగ్రహాల నిర్వాహకులు,గ్రామ పూజారులు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ల చోరి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

**54 ట్రాన్స్ పార్మర్స్ కాపర్ కాయిల్స్ చోరి కేసులో నిందితుడు**




భిక్కనూరు, బతుకమ్మ: కామారెడ్డి, మెదక్ జిల్లాలో 54 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాఫర్ కాయిల్స్ చోరీ చేసిన కేసులో ప్రధాననిందితుడిగా ఉన్న బిచ్కుంద చెందిన షంషేర్ సింగ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కుతరలించడం జరిగిందని కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్ తెలిపారు. శనివారం భిక్కనూరు పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ మధు సుధన్ కేసువివరాలను వెల్లడించారు. భిక్కనూరు, మెదక్ జిల్లాలో ట్రాన్స్ఫార్మర్లను చోరీచేస్తున్న ముఠాను ఇదివరకే పట్టుకోగా ప్రధాన నిందితుడిగా ఉన్న షంషేర్ సింగ్తప్పించుకుని జరుగుతున్నట్లు తెలిపారు. అతడు బిక్కనూర్ మండలం లో రామేశ్వర్ పల్లె గ్రామంలో ట్రాన్స్ఫార్మర్స్ ద్వసం చేసి రాగి తీగలను చోరీ చేసిన నేపథ్యంలో రెక్కి నిర్వహిస్తుండగా భిక్కనూరుపోలీసులు చాకచక్యంగా అతడిని పట్టుకునిఅరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న షంషేర్ సింగ్ నుపట్టుకున్న భిక్కనూరు పోలీస్ లను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రఅభినందించారు. సమావేశంలో భిక్కనూరు సీఐ నరేష్,ఎస్సై అనిల్,కానిస్టేబుల్ పాల్గొన్నారు.